## ఓట్ల వేటలో కేంద్రం దొంగదారి..!



-ఓట్ల తొలగింపుకు భారీ కుట్ర
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో

# భారమవుతున్న యువత..!



**-ఆవేదన, ఆందోళనలో తల్లిదండ్రులు**
**-వట్టిపోతున్న ఉద్యోగ, ఉపాధి రంగాలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తాడేసి తనుకేసి పైస పైస కూడేసి పట్నంలో కొడుకును పై చదువు చదివిస్తే కొలువు దొరకక పోయరా కొమరన్న కొడుకు బరువై పోయేరా. 50 ఏళ్ల క్రితం తెలంగాణ సామాజిక కవి గూడా అంజయ్య రాసిన పాట ఇది. నేటి పరిస్థితులకు ఈ పాట అద్దం పడుతుంది. నానా తంటాలు పడి పిల్లలను చదివిస్తే వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తల్లిదండ్రులకు భారంగా మారుతున్నారు. ఎల్‌కె జి నుంచి ఉన్నత చదువుల వరకు ఎంతో శ్రమించి చదివించిన ఫలితం దక్కడం లేదు. రాను రాను ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వట్టిపోతున్నాయి. పాలకులు ఏమి చెప్పినా దేశ జనాభాలో సగం భాగం ఉన్న యువశక్తి అవకాశాలు లేక నిర్వీర్యమవుతున్నది. ఒకప్పుడు చదివితే ఉద్యోగం గ్యారెంటీ అన్న భావన ఉండేది కానీ నేడు సాంకేతిక విద్యను అభ్యసించిన అవకాశాలు దక్కడం లేదు. గడిచిన పదేళ్లలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారిపోయింది. ఒక పక్క ప్రభుత్వ రంగం పాలకుల విధానాలతో నిర్వీర్యమవుతున్నది. సరిగ్గా 12 ఏళ్ల క్రితం యేటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ సరికొత్త స్లోగన్‌తో అధికారంలోకి వచ్చిన మోడీ యేటా రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేని పరిస్థితి. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరంగా మారి కార్పొరేట్ చేతుల్లో మిగతా 2లో..

## ఖమ్మంలో ఎన్ఎస్‌పి భూమికి ఎసరు..!



**-దొడ్డి దారిన రెగ్యులరైజేషన్**
**-కంటైనర్లతో వ్యాపార స్థలాలు పేదలవేనట**
**-నేతల మాయాజాలం**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంలో రెవెన్యూ, కార్పోరేషన్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో కొందరు ఆక్రమణదారులు సర్కార్ భూమికే ఎసరు పెడుతున్నారు. తమను సంతృప్తి పరిస్తే నందిని పంది, పందిని నంది చేయగల అధికారులు ఇప్పుడు 58, 59 జీవోలను కూడా దుర్వినియోగపరుస్తున్నారు. ఖమ్మం లోని ఎన్నెస్పి కాలువ భూములలో నివాసాలు ఏర్పరచుకున్న వారికి 58, 59 జీవోల క్రింద అప్పట్లో రెగ్యులర్ చేశారు. ఇందులో కొంత మంది వేల గజాలు రెగ్యులర్ చేసుకోగా మరి కొంత మంది స్వల్పంగా తమ ఇంటి పక్కన ఉన్న స్థలాలను రెగ్యులర్ చేయించుకున్నారు. ఇది గత మిగతా 2లో..

## సారు దెబ్బకు అంతా టా..!




**-విద్యుత్ శాఖలో ఓ మోనార్క్**
**-సెలవుపై వెళ్తున్న అధికారులు**
**-బినామీ గుత్తేదారులు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** విద్యుత్ శాఖ వైరా డివిజన్ పరిధిలో ఓ సారు దెబ్బకు ఉద్యోగులు పని చేయలేక ఏకంగా రాజీనామాకే సిద్ధమవుతున్నారు. డివిజనల్ అధికారిగా ఉన్న ఆయన వ్యవహరిస్తున్న తీరు మొత్తం శాఖకే ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. వైరా డివిజన్ పరిధిలో అధికారి దెబ్బకు విద్యుత్ శాఖ ఉద్యోగులు పని చేయలేక ఉద్యోగాలకే రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారు. వైరా మండల పరిధిలోని ఓ ఏఈ ఇక నేను ఉద్యోగం చేయలేనని ఏడికి లేఖ రాయడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ శాఖ సెల్ ఫోన్ సిమ్‌ను స్వాధీనం చేసినట్లు తెలుస్తుంది. ఏఈలు ఇతర సిబ్బంది మిగతా 2లో..

# భారమవుతున్న యువత..!

**(మొదటిపేజీ తరువాయి)**

బంధీ అయింది. ఇక్కడ ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదు. మెరీట్ విద్యార్థులు సైతం ఉద్యోగాలు సాధించలేని పరిస్థితి. దశాబ్ద కాలం పాటు యువతరాన్ని ఆకట్టుకున్న సాఫ్ట్‌వేర్ రంగం ఇప్పుడు తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. ఒక్కో సంస్థ వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నది. పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం కూడా నిరుద్యోగానికి దారి తీస్తుంది. యాంత్రీకరణ ఫలితంగా ఒక పక్క ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించాల్సిన పాలకులు దీనిని పూర్తిగా విస్మరిస్తున్నారు. ఏదో ఒక రకంగా యువతను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు తప్ప ఉపాధి అవకాశాలపై పాలకులు దృష్టిసారించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఉన్నత చదువులు చదివి కూలీలుగా మారలేక, చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాలు లేక పాతికేళ్లు పైబడిన ఇంకా తల్లిదండ్రులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వారి అవసరాలు తీర్చడం ఇప్పుడు తల్లిదండ్రులకు ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు ఉపాధి అవకాశాలను కల్పించక పోవడంతో యువత తీవ్ర నైరాశ్యానికి గురవుతుంది. కొందరు గాడి తప్పి మద్యానికి, మత్తుకు బానిసలవుతుంటే మరికొందరు అసాంఘిక శక్తులుగా తయారవుతున్నారు. ఇది శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉంది. మరికొందరు తమకు కొలువు దొరకలేదన్న ఆత్మనూన్యత భావంతో మానసిక రోగులుగా మారిపోతున్నారు. ఉపాధి పొందగల సామర్థ్యం ఉండి చురుగ్గా ఉద్యోగాల కోసం వెతుకున్న వ్యక్తులు సైతం ఉద్యోగాలు పొందలేక పోతున్నారు. ఈ నిరుద్యోగం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఆర్థిక వ్యవస్థ పతనానికి నిరుద్యోగం కూడా ఒక కారణమవుతుంది. ప్రభుత్వాలపై ఏదో ఒక విధంగా ఒత్తిడి పెరుగుతుంది. సంక్షోభం ఏర్పడినప్పుడు ఒకటి లేదా రెండేళ్ల పాటు ఉపాధి అవకాశాలు కల్పించలేక పోవచ్చు. కానీ దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ తంతు ఇప్పుడు శాపంగా మారుతుంది. పారిశ్రామిక రంగం కూడా కార్పొరేట్ గుప్పెట్లో చేరడం నిరుద్యోగం పెరిగేందుకు కారణమవుతుంది. గతంలో చిరు వ్యాపారాలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉండేది. ప్రభుత్వాలే చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయాన్ని అందించేవి. ఇప్పుడు కార్పొరేట్ వ్యవస్థ బలోపేతంతో చిరు వ్యాపారాలు చిన్నబోతున్నాయి. సొంతంగా వ్యాపారాలు నిర్వహించే పరిస్థితి లేదు. అదే సమయంలో కుటీర పరిశ్రమలు క్రమేపి అంతర్థానమయ్యాయి. ఇంతకు ముందు కుటీర పరిశ్రమలు ఆయా స్థాయిలను బట్టి వందల సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రధానమైన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడంతో యువతరం వ్యవసాయం వైపు దృష్టి సారించడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో వ్యవసాయం పై ఆధారపడిన వారి సంఖ్య 80 శాతం నుండి 90 శాతం వరకు ఉంది. కానీ అది రాను రాను తగ్గిపోయి ఇప్పుడు కేవలం 50 శాతం మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గడం, కొనుగోళ్లు, విక్రయాలు, ప్రకృతి వైపరీత్యాలు, పాలకుల విధానాలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టడంతో యుతరం వ్యవసాయం చేసేందుకు జంకుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పుడు యువ రైతులు కరువవుతున్నారు. ఇదే సమయంలో పాశ్చాత్య విష సంస్కృతి యువతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రక రకాల అలవాట్లు యువతను అవహిస్తున్నాయి. ఉపాధి లేక చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు వేదనను మిగులుస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు చెడిపోయిన యువతను చూసి తమ సంతానంగా చెప్పుకునేందుకు సైతం సిగ్గుపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పాలకులు ఓట్ల రాజకీయాలు మాని ఉపాధి, ఉద్యోగ కల్పన రంగాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎటు తిప్పినా ఓటు వేయించుకుందాం అన్న భావన నుంచి పాలకులు బయటపడాలి. నిరుద్యోగం ఈ దేశానికి శాపంగా మారి యువత ఆవేదన నుంచి ఆవేశంగా మారక ముందే పాలకులు మేల్కొనాలి. తల్లిదండ్రులకు భారంగా మారిన యువతరానికి ఉపాధి కల్పించడం లక్ష్యంగా ప్రణాళికాబద్ధ పాలనకు పూనుకోవాలి. లేదంటే దేశ భవిష్యత్తు గందరగోళంగా మారక తప్పని స్థితి.

# ఓట్ల వేటలో కేంద్రం దొంగదారి..!

**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచేందుకు దొంగదారి ప్రయత్నాలు చేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ బలంగా ఉన్న చోట బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో జరిగిన బిఎల్‌వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్నచోట అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు సంబంధించి పాలేరు నియోజక వర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చట్ట రూపంలో తీసుకువచ్చిన ఈ సర్ ఒక పెద్ద భూతం లాంటిదని ఇది ముమ్మాటికి దొంగదారి చర్య అని మంత్రి ఆరోపించారు. ఒక పద్దతి ప్రకారం 30 నుంచి 35 శాతం ఓట్లను పేక్ ఓట్లుగా చిత్రీకరించి తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. చిన్న పొరపాటు ఉన్న తొలగించడమే ధ్యేయంగా అధికారులు వ్యవహరిస్తున్నారని బీహార్, వెస్ట్‌బెంగాల్‌లో ఈ చర్య ద్వారానే బిజెపి అధికారంలోకి వచ్చిందని తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ సైనికులు దీనిని అడ్డుకోవాలన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో జరిగిన పరిణామాలను ప్రస్థావిస్తూ గతంలో ఓట్లను తస్కరించిన బిజెపి ఇప్పుడు సీట్లను కూడా దొడ్డిదారిన పొందేందుకు ప్రయత్నిస్తుందని ఆ క్రమంలోనే మీనాక్షి నటరాజన్ నామినేషన్లను తొలగించారని ఆయన తెలిపారు. సిబిఐ, ఈడిలతో బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతుందని ఈ రెండు రాజ్యాంగ సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటుందన్నారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఓటు మ్యాపింగ్ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చదువులు, ఇతరత్రా బయట ఉన్న వారి ఓట్లు తొలగించే వారి ప్రమాదం ఉందని అధికారులు వచ్చే ముందు గ్రామంలో చాటింపు వేయించి మన ఓట్లను కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, టిపిసిసి ప్రతినిధి సుధాకర్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరి, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/కొణిజర్ల :** కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్లలో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. తనికెళ్ల పశువుల ఆసుపత్రి నుంచి ఖమ్మం నుంచి వైరా వెళ్లే మెయిన్ రోడ్డు మొత్తం విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖాధికారులు కోరారు.

# సారు దెబ్బకు అంతా టా..!

**(మొదటిపేజీ తరువాయి)**


విధుల్లో జోక్యం చేసుకుంటూ వేధిస్తున్నాడని క్షేత్రస్థాయి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. వైరా, కొణిజర్ల మండలాలకు సంబంధించిన ఇద్దరు ఏఈలు డివిజన్ అధికారి పెట్టే ఇబ్బందులు పడలేక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఓ అధికారి సెలవుపై వెళ్లారు. మరో అధికారి బదిలీ చేయించుకున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా డివిజన్ అధికారి వేధింపులు విద్యుత్ శాఖలోనే చర్చనీయాంశమయ్యాయి. ఉద్యోగులతో పనులు చేయించుకోవాల్సిన అధికారి ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఇప్పుడు వైరా మండలంలో విద్యుత్ శాఖలో ఏఈలే లేని పరిస్థితి. ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తారని మాటలు కించపరిచేవిధంగా ఉంటాయని ఓ ఇంజనీరింగ్ అధికారిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆరోపణలు వినవస్తున్నాయి. డివిజన్ అధికారి మాటలకు అతను మానసికంగా కుంగిపోయి రాజీనామాకు సిద్ధపడినట్లు శాఖలో చర్చ సాగుతుంది. విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్వస్థలంలోనే ఓ అధికారి ఇలా వ్యవహరించడం అమానుషమని అత్యంత కీలకమైన సమయంలో అధికారి వేధింపుల కారణంగా క్షేత్రస్థాయి సిబ్బంది సెలవుపై వెళ్తుండడంతో పరిస్థితి గందరగోళంగా మారే ప్రమాదం ఉంది. స్వేచ్ఛగా సిబ్బందిని పని చేయనివ్వకపోగా వేధిస్తుండటం జరుగుతుండడంతో ప్రస్తుతం ఉన్న సిబ్బంది కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత దూరం బదిలీ చేసినా ఇబ్బంది లేదు కానీ వైరా సబ్ డివిజన్‌లో మాత్రం పని చేయలేమంటున్నారు. ఇదిలా ఉండగా ఈ డివిజన్ అధికారి విద్యుత్ శాఖలో పనులను బినామీ గుత్తేదారుల పేరుతో చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కూడా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు. కీలకమైన విద్యుత్ శాఖలో జవాబు దారిగా ఉండి వినియోగదారులకు అత్యున్నత సేవలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారే ఇలా వ్యవహరిస్తుండటంతో ప్రజాప్రతినిధులు సైతం ఈ విషయంపై దృష్టిసారించాలని వినియోగదారులు కోరుతున్నారు. విద్యుత్ శాఖ వైరా డివిజన్‌లో ఏఈల రాజీనామాలు, ఇతరత్రా వ్యవహారాలు ఎవరు గుత్తేదారులు, ఎవరు పనులు చేస్తున్నారు అనే దానిపై సమగ్ర విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని వినియోగదారులు కోరుతున్నారు. ఇప్పటికే ఒక మండలంలో ఏఈలు లేరని ఈ అధికారి తీరు ఇలాగే కొనసాగితే వైరా డివిజన్‌లో ఏఈలు, ఇతర సిబ్బంది సెలవుపై వెళ్లే అవకాశం ఉందని మొత్తం వ్యవస్థ కుంటుపడే అవకాశం ఉన్నందున ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## మైనర్‌ను పరామర్శించిన కూనంనేని



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మంలో లైంగిక దాడికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనర్‌ను కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం శుక్రవారం పరామర్శించారు. బాలిక తల్లిదండ్రులను కలిసి మనో ధైర్యం కల్పించారు. అత్యుత్తమ చికిత్సను అందించాలని వైద్యులను కోరారు. కూనంనేని వెంట సిపిఐ నాయకులు చాయాదేవి, స్టాలిన్, నళిని తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో ఎన్ఎస్‌పి భూమికి ఎసరు..!



**(మొదటిపేజీ తరువాయి)**

ప్రభుత్వంలో జరిగింది. ఇప్పుడు కూడా 58, 59 జీవోలను అడ్డుపెట్టుకుని కొందరు పైరవీకారులు సాగర్ కాలువ భూములను రెగ్యులర్ చేయించుకుని ఆ స్థలాల్లో కంటైనర్లను ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్నారు. రెవెన్యూ అధికారులు కంటైనర్ ఏర్పాటు చేసుకుని వ్యాపారం నిర్వహిస్తున్న ఓ వ్యక్తికి జీవో నెం. 58 క్రింద రెగ్యులర్ చేశారంటే అధికారులు మామూళ్ల మత్తులో ఎంత గుడ్డిగా వ్యవహరిస్తున్నారో అవగతమవుతుంది. 58 జీవో ప్రకారం 100 గజాల లోపు ఉండి పేదలు నివాసం ఉంటుంటే వారికి ఉచితంగా రెగ్యులర్ చేయాల్సి ఉంది. దీనిని అడ్డం పెట్టుకుని ఎన్నెస్పి కాలువలను రెగ్యులర్ చేయించుకుని దర్జాగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఒక కంటైనర్ ఏర్పాటు చేసిన స్థలాన్ని రెగ్యులర్ చేయడంతో మరో పైరవీకారి తన వ్యాపార స్థలాన్ని కూడా రెగ్యులర్ చేయించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రెవెన్యూ, కార్పోరేషన్, ఎన్నెస్పి అధికారుల తీరు కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా ఉంది. పొట్ట కూటి కోసం ఖమ్మం వచ్చి కాలువలపై తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తుంటే వెంటపడి వారిని తరిమెంత వరకు నిద్రపోని పైరవీకారుల ముఠానే ఇప్పుడు అక్రమించుకోవడం, దొడ్డి దారిన రెగ్యులర్ చేయించుకోవడం దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కంటైనర్లను ఏర్పాటు చేసిన స్థలాన్ని రెగ్యులర్ చేసి భూమిపై అధికారాన్ని కట్టబెట్టిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పేదలు కోరుతున్నారు. పేదలకు ఒక రీతి సంపన్నులకు మరో రీతిగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకుని ఇటువంటి దొడ్డిదారి రెగ్యులరైజేషన్ పనులు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించండి : బాగం




**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయలో జరుగుతున్న ఏఐకెఎస్ జాతీయ సమితి సమావేశంలో ఆయన శుక్రవారం ప్రసంగించారు. తెలంగాణలో అమలు కానీ రుణమాఫీ, రైతు భరోసా, గిట్టుబాటు ధరలు తదితర అంశాలను ఏఐకెఎస్ పోరాట కార్యాచరణను ఆయన వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ముత్యాల విశ్వనాథం లు హాజరయ్యారు.

# పాఠశాల పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**-శ్రామిక మహిళ ఫోరం జిల్లా నాయకురాలు సీతామహాలక్ష్మీ**



**ప్రజాపక్షం/బోనకల్ :** పాఠశాల పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శ్రామిక మహిళ ఫోరం(ఏఐటీయూసీ) జిల్లా నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మీ కోరారు. శుక్రవారం పాఠశాలల కార్మికులతో డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జనరల బాడీ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల పారిశుధ్య కార్మికులు రాష్ట్రంలో 50వేల పైగా పనిచేస్తున్నారన్నారు. వీరిని ప్రభుత్వాలు శ్రమ దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో పాఠశాల సర్వీస్ పర్సన్‌గా గుర్తింపు ఉందన్నారు. ప్రస్తుతం ప్రజాప్రభుత్వం చెప్పే రేవంత్‌రెడ్డి విద్యాశాఖను తన చేతిలో పెట్టుకొని పాఠశాల పారిశుధ్య కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ఉపాధీ హామీ కార్మికులకు గుర్తింపు ఉందని, పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం ఏటువంటి గుర్తింపు లేదన్నారు. పాఠశాల పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించి కార్మికులుగా గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత, మెరుగైన వైద్య సదుపాయం, వేతనాలు వారి బ్యాంకు ఎకౌంట్ వేయడం తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. వేతనాలు కమీటీ ద్వారా అందజేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. అర కొర వేతనాలు చెల్లిస్తూ వీరి జీతాల నుంచే చీపురు, ఫినాయిల్ తదితర ఖర్చుల భారాన్ని పారిశుద్ధ్య కార్మికులపై మోపుతున్నారన్నారు. పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. వీరి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేనియెడల రానున్న పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పై సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శిరీష, మరియమ్మ, జయమ్మ, రాములమ్మ, వరలక్ష్మీ , సునీత తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో అంతర పంటలు సాగు చేయాలి

**ప్రజాపక్షం/రఘునాథపాలెం:** పత్తి పంటలో తప్పనిసరిగా అంతర పంటలుగా పెసర మరియు కంది పంటలు సాగు చేయాలని ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు తెలియజేశారు. శుక్రవారం రఘునాథపాలెం రైతు వేదిక నందు జరిగిన కార్యక్రమంలో ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ సంవత్సరం ఎన్‌నినో ప్రభావంగా రుతుపవన వర్షపాతం తక్కువగా నమోదు అయ్యేటువంటి అవకాశం ఉందన్నారు. బోర్లు, బావుల మీద ఆధారపడినటువంటి రైతులకు రెండో పంటలకు నీటి సౌకర్యం తక్కువగా ఉంటుంది కాబట్టి పత్తి పంటలో సాధ్యమైనంతవరకు అంతర పంటలుగా కంది మరియు పెసర పంటలు వేసుకోవడం వల్ల రైతుకు అదనపు ఆదాయంతో పాటు భూసారం కూడా మెరుగువుతుందని తెలియజేయడం జరిగింది. పప్పు దినుసులు అంతర పంటలుగా సాగు చేయటం వలన రెండు విధానాలుగా పత్తి మరియు అపరాల వలన ఆదాయం చేకూరుతుందని అన్నారు. అపరాల సాగువలన భూసారం కూడా పెరుగుతుందని తెలిపారు. ఐదు వరుసల పత్తికి ఒక వరుస కంది, మూడు వరుసల పెసర లేదా మినుముకి ఒక వరుసల పెసరకు ఒక వరుస కంది, నాలుగు వరుసల మొక్కజోన్నకి ఒక వరుస కంది విత్తుకోవాలని సూచించారు. రైతుల ఈ వానాకాలనికి పెసర రకాలు ఎంసిజి 295, ఎంజిజి 385, కందిరకాలైన 255, ఎల్ఆర్‌జి 41, మినుము రకాలైన పియూ 31, వివెన్‌బి 8 సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది. రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం కింద పెసర మరియు కంది చిరు సంచులను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# పోడు భూములకు పట్టాలివ్వాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో గత 35 సంవత్సరాలుగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా, అట్టి భూముల్లోకి గిరిజనులను రానివ్వకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, దీనిపై వెంటనే చర్యలు చేపట్టి పోడు భూములకు పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ పున్నం సత్యనారాయణకు గిరిజనులు, సిపిఐ నాయకుల ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం, టిఆర్ఎస్ ప్రభుత్వ మూర్ఖపు ధోరణి వల్ల గిరిజనులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములు బీళ్ళు పడాల్సిన పరిస్థితి వచ్చిందని, హరిత హారం పేరుతో వందల కోట్ల రూపాయలు మట్టి పాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకుని గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు గిరిజనులకి ఇచ్చి, పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, తాత్రాజులు, మహిళా సమైక్య జిల్లా కోశాధికారి రంజాన్ బి, రైతు సంఘం నాయకులు కోలేటి వెంకటేశ్వర్లు, తాటి రత్తమ్మ, తారబోయిన రాజమ్మ, వెంకటేశు, కృష్ణ, భద్రమ్మ, కోరం భద్రమ్మ, గడ్డం కృష్ణయ్య, గడ్డం రాజులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కూలిన ఇళ్లు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండలంలోని పలు గ్రామాల్లో గురువారం కురిసిన అకాల వర్షానికి పలు ఇళ్లు , ప్రహారీగోడలు కూలి రహదారులు చిత్తడిగా మారాయి. మండలంలోని మంద్రాజుపల్లిలో నిరుపేద కుటుంబాలైన తుమ్మ నాగయ్య ఇంటి ప్రహారీ, కొనాయిగూడెంలో బిందె చిరంజీవి ఇంటి ముందుభాగం కూలిపోయింది. ఈ క్రమంలో వారి కుటుంబాలు రాత్రి సమయంలో చిన్నపిల్లలతో బిక్కుబిక్కుమంటూ గడిపారని కుటుంబీకులు వాపోతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో రహదారులు సైతం చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారాయని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.



# గ్రామ సమైఖ్య బిల్డింగ్‌కు శంకుస్థాపన



**ప్రజాపక్షం/రఘునాథపాలెం:** మండల పరిధిలోని చింతకుర్తి గ్రామంలో గ్రామ సమైఖ్య భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. గ్రామంలో రెండు సమైఖ్యలు ఉండ గా విజయ గ్రామ సమైఖ్య సంబంధించి ఇటీవల ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కరుణగిరి గ్రామ సమైఖ్యకు భవన నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాలనికి ఎదురుగా దాత కేతినేని సీతరామయ్య 144 గజాల స్థలాన్ని దా నంగా అందజేశారు. అట్టి స్థలంలో శుక్రవారం భవన నిర్మాణానికి సర్పంచ్ తమ్మిని ప్రియాంక ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేశారు. స్థలాన్ని దానంగా అందించిన కేతినేని సీతరామయ్యకు గ్రామ సమైఖ్య సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఐకెపి సిపి సునీత, మాజీ సర్పంచ్ తమ్మిని నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కొత్త కొమరయ్య, వివోలు రేణుక, ఉమా, సూదగాని గోపయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.

# సిఎం ఆర్ఎఫ్ పెండింగ్ ఫైళ్లపై ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక సమీక్ష



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) పెండింగ్ ఫైళ్లు, రీవాలిడేషన్ దరఖాస్తులపై సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక దృష్టి సారించారు. హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్న సిఎంఆర్ఎఫ్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించిన ఎమ్మెల్యే, నియోజకవర్గానికి చెందిన పెండింగ్ ఫైళ్లు, రీవాలిడేషన్ ఫైళ్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సహాయం త్వరితగతిన అందేలా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు సకాలంలో అందే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అత్యవసర వైద్య, ఆర్థిక అవసరాల సమయంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా అందే సహాయం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్న ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైళ్ల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

# గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/మధిరమున్సిపాలిటీ:** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని మండల అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని మాటూరుపేట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటైన కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. రాష్ట ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీఠ వేస్తోందని, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. కార్యకర్తలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, ఇంఛార్జి వెంకట నర్సయ్య, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సూరంశెట్టి కిశోర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మాటూరుపేట నాయకులు మాదాల రామారావు, మాదాల రాంబాబు, మాదాల శ్రీను, చిలువేరు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుత్తేదారు నిర్లక్ష్యంతో నిలిచిన రాకపోకలు



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం:** మండల పరిధిలోని రేమిడిచెర్ల గ్రామపంచాయతీ లోని లక్ష్మీ నగర్ వద్ద ఆర్అండ్‌బీ రహదారిలోని వంతెన నిర్మాణపనులు గుత్తేదారు అసంపూర్తిగా వదిలేయడంతో మార్గంలో నెలల తరబడి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో ఎర్రుపాలెం నుంచి జీ.కొండూరు వరకు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణానికి గాను రేమిడిచర్ల లక్ష్మీ నగర్ వద్ద వంతెన నిర్మాణానికై నిధులు మంజూరు చేశారని ప్రజలు తెలుపుతున్నారు. వంతెన నిర్మాణానికి గుత్తేదారు నిర్మాణ పనులు నత్తనడకన చేస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం సమీపించిన క్రమంలో వాహనదారులు పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 'గౌరవం' ఇచ్చారు ..!

**- 5 నెలల సర్పంచ్‌ల గౌరవ వేతనం విడుదల**
**- ఆనందం వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు**

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** ఎట్ట కేలకు సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్ మాసంలో ఎన్నికైన గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు ఐదు నెలలుగా గౌరవ వేతనం అందక పోవడంతో సర్పంచ్‌లు తీవ్ర నిరాశకు గురవుతున్న తరుణంలో ప్రభుత్వం గౌరవ వేతనాన్ని అందించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 479 గ్రామ పంచాయితీలు ఉండగా, ఒక్కొక్క సర్పంచ్‌కు నెలకు రూ.6500లు చొప్పున ఐదు నెలలకు చెందిన రూ. రూ.1కోటి 55 లక్షల 67,500 లను వారి వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఒక్కొక్క సర్పంచ్‌కు రూ.32500ల చొప్పున నగదు జమలువుతున్నాయి.

**మాజీలకు మొండి చెయ్యే :** గత పాలకవర్గాల్లో సర్పంచ్‌లుగా కొనసాగిన మాజీ సర్పంచ్‌ల వేతన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేదు. డిసెంబర్‌తో తమ పదవీ కాలం పూర్తయి ప్రస్తుతం ఐదు నెలలు అవుతున్నా ఈ ప్రభుత్వానికి పాత బకాయిలు విడుదల చేసేందుకు మనసు రాకపోవడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా దయతలచి తమకు రావాల్సిన బకాయి గౌరవ వేతనాన్ని విడుదల చేయాలని మాజీలు కోరుతున్నారు.

## బాపనకుంటలో ఫ్రైడే డ్రైడే



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఎంపిహెచ్‌సి) ఆధ్వర్యంలో బాపనకుంట గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి డోర్‌టుడోర్ యాంటీ లార్వా సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వా పెరిగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టారు. అలాగే ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటిస్తూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కూలర్లు, డ్రమ్‌లు, కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటిని మరిగించి తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సత్తెమ్మ పీహెచ్‌ఎన్ డి. పరంగిణి హెచ్‌ఈ, లక్ష్మీ ఎంఎల్‌హెచ్‌పి, ప్రమీల ఏఎన్‌ఎం, రాంప్రసాద్, కృష్ణ హెల్త్ అసిస్టెంట్ ఆశ కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం వెంగళరావు 27వ వర్ధంతి



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంకళరావు 27వ వర్ధంతిని బూర్గంపాడు మండల కాంగ్రెస్ కమిటీ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సారపాక ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు జలగం వెంకళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డగా గుర్తింపు జలగం వెంకళరావు పొందారని, జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. భద్రాచలం పేపర్ బోర్డ్స్, మణుగూరులో భార జల కర్మాగారం, సింగరేణి సంస్థల అభివృద్ధికి జలగం వెంకళరావు చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్‌రెడ్డి, బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వారాల వేణు, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, ఇల్లంగి లాలయ్య, భర్మావత్ రాంబాబు, యాకూబ్ పాషా, పాలకుర్తి ప్రభాకర్, భూక్య లక్ష్మణ్, కందుల అప్పారావు, తిరుపతి చంటి, తదితరులు పాల్గొన్నారు.


## గ్యాస్ గోడౌన్ వాహనాలతో రోడ్డుపై గుంతలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని మంచికంటి నగర్‌లో ఉన్న అభిరామ్ గ్యాస్ గోడౌన్‌కు వచ్చే భారీ వాహనాల రాకపోకల కారణంగా మెటల్ రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడడంతో స్థానిక ప్రజలు శుక్రవారం ధర్నాకు దిగారు. రోడ్డు దిబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సదర్ లాల్, ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్‌రావు సంఘటన స్థలానికి చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అభిరామ్ గ్యాస్ గోడౌన్ యాజమాన్యాన్ని వెంటనే అక్కడికి రావాలని డిమాండ్ చేయగా, యాజమాన్యం అందుబాటులో లేదని సిబ్బంది తెలిపారు. దీంతో గ్రామస్తులు ధర్నా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ తహసీల్దార్ సూర్య ప్రకాష్‌రావు, సివిల్ సప్లై అధికారి రాజేశ్వరరావులతో ఫోన్‌లో మాట్లాడారు. మంగళవారం తమ కార్యాలయంలో గ్రామస్తుల సమక్షంలో గ్యాస్ గోడౌన్ యాజమాన్యంతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధుల హామీతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. ఈకార్యక్రమంలో మంచికంటి నగర్‌కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాడిదల వాగు ఎక్కడ...?

**-బ్రిడ్జి పెద్దది.. వాగు చిన్నది**
**-ఆక్రమణలతో మాయమైన సహజ జలమార్గం**
**-భూస్వాముల కబ్జాలో వాగు**
**-తామర చెరువు నుంచి వేశ్యకాంతల చెరువు వరకు ప్రవహించిన నీటి మార్గం ఏమైనట్లు...?**



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** సత్తుపల్లి పట్టణంలో ఒకప్పుడు వరద నీటికి ప్రధాన మార్గంగా ఉన్న గాడిదల వాగు ఇప్పుడు ఎక్కడ ఉందన్న ప్రశ్న ప్రజల నుంచి అధికార యంత్రాంగానికి ఎదురవుతోంది. వాగు పేరుతో రికార్డులు ఉండగా, నేలమీద మాత్రం వాగు ఆనవాళ్లు కనుమరుగవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. కోట్ల రూపాయల విలువైన భూముల మధ్య ఒక సహజ జలమార్గం మాయమవడం వెనుక ఎవరి హస్తం ఉందన్న చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది.

### వాగు ఉండేది... వరద పారేది...

స్థానిక వృద్ధులు, రైతుల కథనం ప్రకారం తామర చెరువు అలుగు పారినప్పుడు వచ్చే వరద నీరు అయ్యగారిపేటలోని గాడిదల వాగు ద్వారా ప్రవహించి వేశ్యకాంతల చెరువుకు చేరేదని, ఈ ప్రవాహం కారణంగా సత్తుపల్లి కాకర్లపల్లి రహదారి, అయ్యగారిపేట ప్రాంతాల్లో వరద ఉధృతి స్పష్టంగా కనిపించేదని చెబుతున్నారు.అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ఓకే వాగేదివారద మాత్రం వస్తోందని, నీటి ఒత్తిడి కూడా అలాగే ఉంది. కానీ ఆనీరు పారేవాగు మాత్రం కనిపించడంలేదనిప్రజలుఆరోపిస్తున్నారు.

### బ్రిడ్జీ పెద్దది... వాగు చిన్నది ఎలా..?

గాడిదల వాగుపై నిర్మించిన వంతెనను చూస్తే ఒకప్పుడు అక్కడ పెద్ద మొత్తంలో వరద నీరు ప్రవహించేదని స్పష్టమవుతుంది. అయితే ప్రస్తుతం వంతెన కింద కనిపిస్తున్న ప్రవాహ మార్గం చాలా చిన్నదిగా మారిపోయింది. దీనిపై ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.వరద కోసం అంత పెద్ద వంతెన నిర్మిస్తే, ఇప్పుడు వాగు ఎందుకు కనిపించడం లేదంటున్నారు. వంతెన నిర్మాణ సమయంలో ఉన్న అసలు వాగు వెడల్పు ఎంత...?, ప్రస్తుతం ఎంత మిగిలింది ఎంత అని, మధ్యలో ఏం జరిగింది , అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారు.ఆక్రమణలతో మాయమైన జలమార్గంస్థానికుల ఆరోపణల ప్రకారం గాడిదల





వాగు పరివాహక ప్రాంతాన్ని క్రమం గా భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారులు ఆక్రమించుకున్నారని చెబుతున్నారు. రెవెన్యూ రికార్డుల్లో వాగుగా నమోదైన భూములపై వ్యవసాయం, ప్లాట్లు, ఇతర నిర్మాణాలు వెలిసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములు, వాగు లు, చెరువులు ఆక్రమణలకు గురికావడం కొత్త విషయం కాకపోయినా, పూర్తిస్థాయి సహజ జలమార్గమే కనుమరుగయ్యే స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగించే అంశమని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.వాగు వెడల్పు తగ్గడం, సహజ ప్రవాహ మార్గాలు మూసివేయడం వల్ల భవిష్యత్తులో పట్టణానికి మరింత వరద ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు నిరంతరాయంగా ప్రవహించే నీరు ఇప్పుడు అడ్డంకులు ఎదుర్కొంటే, అది సమీప కాలనీలు, రహదారులు, వ్యవసాయ భూములపై ప్రభావం చూపే అవకాశం ఉందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల చిన్నపాటి వర్షాలకే నీరు నిలిచిపోవడం దీనికి సంకేతమంటున్నారు.

### అధికారుల మౌనం ఎందుకు...?

ప్రజలు పలుమార్లు సమస్యను ప్రస్తావించినప్పటికీ సంబంధిత శాఖలు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా వాగు అసలు పరిమితులను గుర్తించి సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.వాగు ఎక్కడ ప్రారంభమై , ఎక్కడ ముగుస్తుంది...?. ఎంత మేర ఆక్రమణ జరిగింది...?. ఎవరు ఆక్రమించారు...?. ఎంత ప్రభుత్వ భూమి కోల్పోయింది....? అనే అంశాలపై అధికారిక నివేదిక విడుదల చేయాలని కోరుతున్నారు. కబ్జాదారుల చెర నుంచి వాగును కాపాడాలిగాడిదల వాగు కేవలం ఒక జలమార్గం మాత్రమే కాదు. అది సత్తుపల్లి పట్టణ వరద నియంత్రణ వ్యవస్థలో కీలక భాగమని స్థానికులు గుర్తుచేస్తున్నారు. వాగును పునరుద్ధరించి, ఆక్రమణలను తొలగించి, సహజ ప్రవాహాన్ని పునరుద్ధరించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# ఖరీఫ్‌కు రైతుల సన్నద్ధం..!

**-పంట మారితేనే సాగు బాగు**
**-వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు ఎంపిక చేసుకోవాలి**

**ప్రజాపక్షం/మధిరమున్సిపాలిటీ:** రుతుపవనాలు రాకతో మధిర డివిజన్‌లోని రైతాంగం ఖరీఫ్ సాగు పనుల్లో నిమగ్నమైంది. పొలాల్లో తగిన తేమ ఏర్పడటంతో రైతులు భూములను దున్ని విత్తనాలు చల్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే విత్తనాల విత్తకం ప్రారంభమైంది. ముఖ్యంగా చింతకాని మండలంలో తొలివర్షానికే రైతులు పత్తి విత్తనాలు నాటడం ప్రారంభించారు.వ్యవసాయశాఖ అధికారులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి విధానాలను అవలంభించాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ రైతులు సాంప్రదాయ పంటలైన వరి, పత్తి, మిర్చి, మక్కలపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పంట మార్పిడి ద్వారా భూసారం పెరగడంతోపాటు పురుగుమందుల వినియోగం తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అధికారులు అవగాహనకల్పిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో మధిర డివజన్‌లో సుమారు 83,913ఎకరాల్లో పత్తి, 47,854 ఎకరాల్లో వరి, 9,230ఎకరాల్లో మిర్చి, 8,500ఎకరాల్లో పెసర, 22వేల ఉకరాల్లో సుబాబులు సాగుచేసే అంచనా ఉందని, గతేడాదితో పోల్చితే మిర్చి, పెసర, సుబాబులు, వంటి పంటల విస్తీర్ణ కొంతమేరకు పెరగనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు నీటి వినియోగం దృష్టిలో ఉంచుకుని వరి, పత్తి సాగును తగ్గించి పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు,ఉద్యానవన పంటలవైపు మొగ్గుచూపాలని సూచిస్తున్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు, ధ్రువీకరించిన ఎరువులు వినియోగించి, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఖమ్మం జిల్లా పరిధిలో కూడా ఈసారి వర్షాల కొరత అవకాశాలు ఉండే నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. నీటి లభ్యత, భూసార పరిస్థితులు, మార్కెట్ అవకాశాలను అన్నింటినీ పరిశీలించి



రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

### వాతావరణ శాఖ అంచనాలు, వ్యవసాయ శాఖ సలహాలు పాటిస్తే మెరుగైన ఫలితాలు

రైతులు కూడా వాతావరణ శాఖ అంచనాలు పరిగణనలోకి తీసుకుని, వ్యవసాయ శాక సలహాలను పాటిస్తే రైతులు ప్రతికూల పరిస్థితులను అధికమించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. సకాలంలో మరిన్ని వర్షాలు కురిస్తే ఈ ఖరీప్ సీజన్ రైతులకు ఆశాజనకంగా మారుతుందని రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ' పంట మారితేనే సాగు బాగు..వాతావరణాన్ని దృష్టిలో పెట్లుకుని సాగు చేస్తేనే రైతుకు లాభం ' అనే సందేశంతో అధికారులు రైతులను అప్రమత్తం చేస్తున్నారు.

### వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలి: సాయి ధీక్షితులు, మండల వ్యవసాయశాఖ అధికారి

రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటను నిర్ణయించుకుని సాగుచేస్తే మంచి దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి ధీక్షితులు సూచించారు.

# తాలిపేరు కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి

**- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**- క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటన**



**ప్రజాపక్షం/భద్రాచలం :** తాలిపేరు కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించి ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని దుమ్ముగూడెం మండలంలో కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మొదటిగా వీరభద్రాపురం గ్రామం పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టు ఎడుమ కాలువను పరిశీలించిన కలెక్టర్ కాలువ పరిస్థితులు, నీటి ప్రవాహం, ఆయకట్టు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24700 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో 34 డిస్ట్రిబ్యూటరీ కెనాళ్ల ద్వారా సుమారు 21100 ఎకరాల అయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కాలువలో పెరిగిన గడ్డి, చెత్త పూడిక తీతను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయకట్టు చివరి భూముల వరకూ నీరు చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై సమగ్ర ఆరా తీశారు. ఇన్పేషంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, సేవల నిర్వహణను పరిశీలించారు. ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీలో అనుసరిస్తున్న విధానంపై ఆరా తీశారు. అనంతరం ఔషద నిల్వల గదిని పరిశీలించి మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. అలాగే ఇన్, ఔట్పేషంట్ రిజిష్టర్, ఇతర వైద్య రికార్డులను స్వయంగా పరిశీలించారు. పాము, తేలు కాటుకు గురైన రోగులకు అవసరయ్యే అత్యవసర మందులను నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాముకాటుకు గురైన వ్యక్తికి అందించే చికిత్స విధానం, అనుసరించే వైద్య ప్రొటోకాల్ పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ స ందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు కాలువల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని, ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రతీ రోగికీ నాణ్యమైన, అత్యవసర వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

# వలస గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-కుల ధ్రువీకరన పత్రాలు జారీ చేయాలి**
**-సితార స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజనుల సమస్యలపై చర్చ**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని దేవయ్యగుంపులో సితార స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణలో నివసిస్తున్న వలస గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కుల ధ్రువీకరన పత్రాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ఛత్తీస్‌గడ్ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత కుంట శాసన సభ్యుడు కోవాసి లక్ష్మా హాజరై గిరిజనుల సమస్యలను తెలుసుకుని సంబంధిత ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా మానవ హక్కుల సంఘం జాతీయ ఛైర్మన్ అనంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ వలస గిరిజనులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, పరి



పాలనా సమస్యలను వివరించారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలులో కుల ధ్రువీకరణ పత్రాల కొరత వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి, పొడియం నరేంద్రకుమార్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ పొడియం ముత్యాలమ్మ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాయం జయబాబు దొర, జిల్లా ఉపాధ్యక్షుడు గోగ్గల నారాయణ, పూనం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైవే అథారిటీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

**- ప్రమాద కరంగా గోదుమ వాగు బ్రిడ్జీ**
**- ఇబ్బందులు పడుతున్న వాహనాలదారులు, ప్రజలు**
**- తక్షణమే చర్యలు తీసుకోవాలి**
**- సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రామవరం గోదుమ వాగు బ్రిడ్జీపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను తక్షణమే తొలగించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. రామవరం పరిధిలోని గోదుమవాగు బ్రిడ్జీపై చాలా రోజులుగా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో శుక్రవారం సిపిఐ నాయకులు, ప్రజాప్రతినిధు లు బ్రిడ్జీని సందర్శించి గుంతల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ వేలాది వాహనాల రాకపోకలు సాగే ప్రధాన రహదారిపై ఉన్న వంతెన అధ్వాన్నంగా మారినా నేషన్ హైవే అథారిటీ అధికారులు పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. ఇక్కడ తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాహనాలు తీవ్ర గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, లేనిపక్ష్యంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి జాతీయ రహదారిని దిగ్బందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరపాటి సుధాకర్, సర్పంచ్ వాడె రాము లు, నాయకులు మోహన్ రావు, దాసరి అశోక్, సతీష్, కృష్ణ, ఇరిగినేని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**ప్రజాపక్షం/కారేపల్లి:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధరావత్ వినోద్ అన్నారు. గుంపెళ్ళగూడెం గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతు ఖాతాల్లో మొక్కజొన్న డబ్బులు జమ అయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైరా ఎంఎల్‌ఏ మాలోత్ రాందాస్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధరావత్ వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టిందన్నారు. ఎంఎల్ఏ రాందాస్ నాయక్ నాయకత్వంలో వైరా నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు భూక్య సైదులు నాయక్, బానోత్ చక్రం, వాంకుడోత్ వస్త్రం, ధరావత్ భాస్కర్, భూక్య సోమల, భూక్య బాబురావు, వాంకుడోత్ వినోద్, బానోత్ కిషన్, బానోత్ సీతారాములు, యువ కాంగ్రెస్ నాయకులు బానోత్ అశోక్, భూక్య రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం



**ప్రజాపక్షం/ములకలపల్లి :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ములకలపల్లి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా 10 గ్రామాలకు చెందిన చిల్డ్రన్స్ పార్లిమెంట్ సభ్యులు, కౌమార బాలికలతో కలిసి ములకలపల్లి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి బాల కార్మికత్వ నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేశారు. అనంతరం కాన్వెంట్ ఆవరణలో జరిగిన సమావేశంలో సర్పంచులు కొర్సా చంద్రలేఖ, మడకం రవి, తుర్రం శ్రీనివాసరావు, ఎస్ఐ మధుప్రసాద్, భరోసా సిబ్బంది సంధ్యారాణి, రమాదేవి పాల్గొని మాట్లాడారు. విద్యే మంచి భవిష్యత్తుకు పునాదని, ప్రతి చిన్నారికి విద్యాభ్యాసం హక్కుగా లభించాల్సిందేనని అన్నారు. బాల కార్మికత్వం చట్టరీత్యా నేరమని, బడి ఈడు పిల్లలందరూ తప్పని సరిగా పాఠశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు, సమాజం బాధ్యత తీసుకోవాలని సూచించారు. విద్యతోనే పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవచ్చని, బాల కార్మికత్వం లేని సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిస్టర్స్ ఉదయ, దీప్తి, బెనోసియా, రాజ్యం పాల్గొన్నారు.

## ప్రజల హక్కుల పరిరక్షణకు సంస్థ కృషి




**ప్రజాపక్షం/పినపాక:** జాతీయ మానవ హక్కుల, ఆర్టీఐ కౌన్సిల్ నూతన కార్యాలయాన్ని పినపాక, మణుగూరు మండలాల సరిహద్దులోని చిక్కుడు గుంట గ్రామంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఎదురుగా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టు సంఘం నాయకులు చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురిని శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. ఈసందర్భంగా శ్రీరామ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణ, సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం, బాధితులకు న్యాయం అందించడంలో జాతీయ మానవ హక్కులు, ఆర్టీఐ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు బందా సతీష్, కట్ల ప్రణయ్ కుమార్, కుంజ గణేష్, కాసినేడి బలరామకృష్ణ, సూరేపల్లి ధనుంజయరావు, ప్రవీణ్, జర్నలిస్టులు బిల్లా నాగేందర్, శ్రీరామ్ బృహస్పతి, సాంబశివరావు, సాయి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నియామకాల వయోపరిమితి పెంచాలి




**ప్రజాపక్షం/భద్రాచలం :** పోలీస్ శాఖలో విధుల నిర్వహించేందుకు సిద్ధ పడుతున్న అభ్యర్థుల వయో పరమితిని పెంచాలని ఆ అభ్యర్థులు రాష్ట్ర ఫారెస్ట్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శుక్రవారం అభ్యర్థులు మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి 36సం. ఎస్సై అభ్యర్థుల వయోపరిమితి 37 సం.లకు పెంచాలని, 20వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. గత నియామకాల్లో జరిగిన ఇబ్బందులు, కోవిడ్ ప్రభావం, ఇతర కారణాల వల్ల అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యుత్‌శాఖాభివృద్ధికి రూ.37.38 కోట్లు

**-పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఎనర్జీ వినియోగం**
**-రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**
**- మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** ప్రజాప్రభుత్వంలో విద్యుత్‌రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలో శుక్రవారం తిరుమలాయపాలెం 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌కు, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ..పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా కారణంగా పొలాలకు వెళ్లిన రైతులు పాముకాటుకు గురయ్యేవారని తెలిపారు. గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలోనే రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, గత రెడున్నరేళ్లలో పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు రూ.37.38కోట్లు వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఇళ్లపైనుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్లు కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. రూ.9కోట్లు వ్యయంతో మూడు ఉపకేంద్రాల పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబాలకు రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దరావత్ సుజాత, విద్యుత్ శాఖ ఎస్.ఈ.శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య, తహసీల్దార్ లూథర్‌విల్సన్, ఎంపీడీఓ షేక్ సిలార్‌సాహెబ్,విద్యుత్ శాఖ డీఈ సీ.హెచ్.నాగేవ్వరరావు, ఏడీఈ కోక్యనాయక్, ఏఈ గడ్డం నరేందర్, పాలేరు ఆత్మకమిటీ చైర్మన్ చావా వివరామకృష్ణ, డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాగబాబు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**-ప్రజల అవసరాలకనుగుణంగా పాలన**
**-మున్సిపల్ ఛైర్‌పర్సన్ డా॥ కాపా చంద్రకళ**

**ప్రజాపక్షం/ వైరా :** ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన అందించడమే మా లక్ష్యమని 14వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో బోరు నిర్మాణం చేపట్టడం జరిగింది. శుక్రవారం బోరు నిర్మాణ ప్రాంతంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డా॥ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్, వార్డు కౌన్సిలర్ దీరావత్ వెంకటేశ్వర్లుతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డా॥ కాపా చంద్రకళ మురళీ కృష్ణ మాట్లాడుతూ 14వ వార్డులో సీత్లా పండుగ చాలా ఘనంగా జరుపుకుంటారు. వార్డు ప్రజల భక్తి శ్రద్ధలను దృష్టిలో పెట్టుకుని తాగునీటిని అందించాలనే లక్ష్యంతో బోరు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. మున్సిపాలిటీలో తాగునీటికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది, ప్రజల సమస్యలను నేరుగా తెలపాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మెడికల్ అధ్యక్షులు డా॥ కాపా మురళీకృష్ణ, వీరన్న, దీరావత్ బిక్షాలు, తోటకూర శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.



# గోవిందాపురంలో రైతులకు అవగాహన సదస్సు





**ప్రజాపక్షం/ వైరా :** వైరా మండలం గోవిందాపురం గ్రామంలో రైతులకు ఎలినినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను బట్టి సరైనటువంటి విత్తనాల రకాలను ఎంచుకోవాలని ఒకే రకం విత్తనంపై ఎప్పుడు ఆధారపడవద్దన్నారు. ఒకే రకం విత్తనం వాడటం వల్ల దిగుబడి తగ్గిపోతుందన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేసుకోవాలని ప్రత్యామ్నాయ పంటలైన కంది, పెసర, మినుము వంటి అపరాలను ఎంచుకోవాలన్నారు. అనంతరం వైరా మండలం సొసైటీ గోడౌన్ వద్ద జిలుగుల పంపిణీ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. రైతులు అధికారులకు సహకరించి విత్తనాలను తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు యశ్వంత్, రాజేష్, సొసైటీ సిఈవో రామకృష్ణ, గోవిందాపురం సర్పంచ్ రంగిశెట్టి కళావతి, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిబ్బంది ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సెర్ప్, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన సూచించారు. ఐడిఓసిలో పై రెండు శాఖల సిబ్బందికి ఎరిక్సన్ ఇన్సూరెన్స్ ప్రై.లి. కంపెనీ, హైదరాబాద్ వారి సౌజన్యంతో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సైతం ఆరోగ్య పరీక్షలు నిర్వహించకున్న అనంతరం మాట్లాడారు. సిబ్బందిలోని వారంతా 40 సం. పై బడిన వారే కావడంతో ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, నిత్యం పని ఒత్తిడిలో సిబ్బంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని, ప్రతీ ఒక్కరూ ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మొత్తం 202 మందికి బిపి, షుగర్, క్యాల్షియం, కొలెస్ట్రాల్, లిపిడ్ ప్రొఫైల్, ఇసిజి, 2డి ఎకో, కంటి సంబంధిత వైద్య పరీక్షలు జరిపించారు.



# గుడిసె నివాసుల స్థితిగతులపై సర్వే



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** గ్రామీణ ప్రాంతాల్లోని గుడిసెలల్లో నివసించే వారి స్థితిగతులపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం ఎంపీడీఓ ఎం.ఎర్రయ్య సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు గుడిసెల్లో ఎంతకాలం నుంచి నివసిస్తున్నారు? వారి జీవనవిధానం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే నిర్మాణం చేసుకోగలరా? తదితర విషయాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా కార్యదర్శిగా నూకల అన్నపూర్ణ



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యదర్శిగా వైరాకి చెందిన నూకల అన్నపూర్ణను నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని అందజేశారు. నూకల అన్నపూర్ణ మాజీ వైరా మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలిగా పనిచేశబూరు. రాజకీయాల్లో కూడా తనకంటూ మంచి పేరును కూడా సంపాదించుకున్నారు. అదేవిధంగా వాసవి మాత, ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన రీతిలో మాట్లాడుతూ ప్రజలని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నూకల అన్నపూర్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, ఆర్యవైశ్య పెద్దలు పెట్టుకున్న నమ్మకంతో పనిచేస్తాను. ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాల్లో అందరికి చేరే విధంగా చూస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాదరావు, మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రంగా వాసవి



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలిగా రంగా వాసవిని నియమించారు. వైరాకి చెందిన రంగా వాసవిని నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని అందజేశారు. ఈ సందర్భంగా రంగా వాసవి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు రాయపూడి భవాని, ఆర్యవైశ్య పెద్దలు వనమా విశ్వేశ్వరరావు నూకల వాసు తిరుమల కృష్ణమూర్తి సూచనలు సలహాలతో పనిచేస్తాను. ఆర్యవైశ్య మహాసభ ద్వారా సేవ చేసేందుకు ఈ అవకాశం కల్పించిన ఆర్యవైశ్య పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి, నూకల వాసు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాదరావు, మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనపై న్యాయ అవగాహన సదస్సు

**-14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టొద్దు : జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్రకుమార్**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలంలోని బ్రిక్ లైన్ ఇండస్ట్రీ వద్ద ఇటుక బట్టీల యజమానులకు బాల కార్మికుల నిర్మూలనపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్రకుమార్ పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలలోపు పిల్లలను పనుల్లో నియమించడం చట్టవిరుద్ధమని, అలాంటి పిల్లలను తప్పని సరిగా పాఠశాలలకు పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని పేర్కొన్నారు. అలాగే బాల కార్మికుల నిషేధ చట్టంలోని నిబంధనలను వివరిస్తూ, బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు. చిన్నారుల భవిష్యత్తు విద్యతోనే వెలుగొందుతుందని, బాల కార్మికత్వ నిర్మూలనకు యజమానులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలోచన నాగరాజు, బ్రిక్స్ యూనియన్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొండలరావు, గుర్రం రవీందరక్, ఆకటి రవీందర్‌రెడ్డి, వడ్డెంపూడి రాము, నర్సిరెడ్డి, నాగేశ్వరరావు, ఎల్లారెడ్డి, జయచంద్రారెడ్డి, బద్ధం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంకెళ్లు వేసిన దొరలు..మొసలి కన్నీరు కారుస్తున్నారు...

**- రైతుల కష్టం తెలియనోళ్లకు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కులేదు : మంత్రి పొంగులేటి**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే..రైతులకు సంకెళ్లు వేసిన దొరలు..నేడు రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి ఎని వాసరెడ్డి ఆరోపించారు. మండలంలోని బైరవపల్లి గ్రామపంచాయతీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రైతుల కష్టం తెలియనివాళ్లకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేద న్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతును రాజు చేస్తుందని, వారికి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లించిన రైతు ప్రభుత్వం తమదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామ న్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ గింజను కొనుగోలు చేశామని, ఈ సీజన్‌లోనే 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలి పారు. ప్రజాదర్బార్‌లో ఇందిరమ్మ ఇళ్లకు 11వేల దరఖాస్తులు అందా యని, రాష్ట్రంలో మొదటి విడతలో 4.50లక్షలు ఇచ్చామన్నారు. రెండో విడతగా 2.50లక్షల ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలి పారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్, బస్సు, సన్నబియ్యం పేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేశ్, భద్రయ్య, బచ్చ లకూరి నాగరాజు,పసుపులేటి శ్రీలత, గుండపనేని లక్ష్మణరావు, బోయిన వేణు, మరికంటి ఉమారాణి, సిపిఐ నాయకులు మల్లెబోయిన ఉపేందర్, బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్, కనకబండి రామయ్య, పోలంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యత

**-సిపి సునిల్‌దత్**





**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** పోలీసు సిబ్బంది ఆరోగ్యానికే పోలీసు శాఖ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అన్నారు. ఏఆర్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుక్ర వారం హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వ ర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. సీపీ దీనిని ప్రారంభించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉంటేనే విధుల సక్రమంగా నిర్వ హించగలుగుతారని, కుటుంబంలో ప్రశాంత ఉంటుందన్నారు. స్వీయ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి కారణంగా గుండెసంభందిత వ్యాధులు వస్తాయని ముందుగానే వాటిని గుర్తించి నివారించడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసీజీ, టూడీఈకో వంటి పరీక్షలను యశోద ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచితంగా ఇటువంటి శిబిరాలు నిర్వహించి సిబ్బందికి ఆరోగ్యస్థితిగతులపై ప్రోఫైల్ ఇస్తున్నట్లు సిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ఆస్పత్రి గుండె వైద్యనిపుణులు భరత్‌రెడ్డి, సినియర్ మేనేజర్ వినయ్ కుమార్, ఎస్‌బి ఏసిపి మహేష్, ఏఆర్ ఏసిపి సుశీల్‌సింగ్, నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందికి వేతన హామీ అమలు చేయాలి

**- నరాటి ప్రసాద్**



**ప్రజాపక్షం/ పాల్వంచ :** అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి వేతనాలు పెంచుతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకోవాలని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పాల్వంచ సిఆర్ భవన్లో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియూసి జిల్లా కౌన్సిల్ సమావేశం గోనె మణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరాటి మాట్లాడుతూ టీచర్లకు, హెల్పర్లకు రోజురోజుకూ అదనపు పని భారం పడుతోందని, వేతనాలు, ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లుల చెల్లింపు సమస్య కొనసాగుతూనే ఉందన్నారు. బిఎల్ఓ విధులతో సహ ఇతర అదనపు బాధ్యతల కారణంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. అందువల్ల సిబ్బందికి అప్పగించిన బిఎల్ఓ విధులను రద్దు చేయాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలల పేరుతో అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యతను తగ్గించే విధానాలు అమలవుతున్నాయని, దీనివల్ల అంగన్వాడీ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. టీచర్లలో పదేళ్లు పూర్తి చేసి డిగ్రీ,పీజీ ఉన్న వారికి సిడిపిఓ గ్రేడ్ 1 సూపర్వైజర్, కార్యాలయ సిబ్బంది పోస్టుల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ.15 వేలు, హెల్పర్లకు రూ.15వేలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం ఇకనైనా మాట నిలుపుకోవాలని నరాటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోనె మణి, రెడ్డి అరుణ, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లిఖార్జున్, అన్నారపు వెంకటేశ్వర్లు, విజయ, శ్రీలత, సావిత్రి, సుభాషిణి, వినోద, భారతి, నీరజ, సరోజని, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవల అమలులో పారదర్శకత అవసరం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజలకు మీ సేవ ద్వారా అందిస్తున్న సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని మీ సేవల జిల్లా మేనేజర్ సదేశ్వర్రావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం తహశిల్దార్ పుల్లయ్య ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయంలో చేపట్టిన సమావేశంలో టిపిఓలు, ఆర్ఐలు, మీసేవా వీఎల్ఇలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదేశ్వరరావు మాట్లాడుతూ ఆదాయ,కుల, నివాస, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు, ఈబిసి, ఓబిసి తదితర సేవలకు సంబంధించిన మీ సేవా దరఖాస్తులు పరిశీలిన పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తు దారులు సమర్పించిన డిజిటల్ పత్రాను మాత్రమే పరిశీలించి నిబంధనలకు మేరకు అమోదం లేదా తిరస్కరణ నిర్ణయాలను తీసుకోవాలన్నారు. భౌతిక పత్రాలను స్వీకరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఓ, ఎమ్ఆర్ఐ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేష్ వినియోగంపై అధికారులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనను సులభతరం చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించవచ్చన్నారు. ప్రతీ దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు, మీసేవా కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని, సాంకేతిక, పారిపాలన సమస్యలు ఎదురైతే సంబంధిత తహశిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిపిఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఇలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# అద్దె భవనంలో అష్ట కష్టాలు..!

**సబ్ రిజిస్టర్ కార్యాలయం లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది**



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్వహణ అద్దె భవనంలో కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. మౌలిక వసతులు కొరతతో రిజిస్ట్రేషన్ కి వస్తున్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. చాలీచాలని గదులు ఇరుకు గదులు ఉక్క పోత తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లాడ, కల్లూరు మండలాలకు చెందిన ప్రజలకు ఈ కార్యాలయం ఉపయోగపడుతుంది. వందలాదిమంది ఉపయోగించుకునే ఈ కార్యాలయం లో మౌలిక వసతులు తోపాటు ఇరుకు గదులు తో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వస్తున్న కూడా ప్రభుత్వం స్పందన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీంతోపాటు నెట్ సర్వర్ సౌకర్యం లో కూడా తరచూ అంతరాయం ఏర్పడుతుంది. దీనివలన ఆన్లైన్ కార్యక్రమం ఆలస్యం అవుతుంది. గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా పక్కా భవనం కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టిన మంజూరు కాలేదని వారు పేర్కొంటున్నా. స్థలం ఉండి నిర్మాణం చేపట్టిన కూడా అది కోర్టు పరిధిలో వివాదంగా మారడంతో పక్కా భవనం నిలిచిపోయింది. దీంతో అద్దె భవనంలోనే తప్పనిసరి పరిస్థితుల్లో నిర్వహణ చేయాల్సి వస్తుందని నిర్వాహకులు తెలుపుతున్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ భవనాలలోనే సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్వహించాలని ఆదేశాలు ఉన్న కూడా పాత భవనాలు పాత ఎంపీడీవో కార్యాలయం, హౌసింగ్ ఏఈ పాత కార్యాలయం లో అనుకూలంగా లేకపోవడంతో మళ్లీ అద్దె భవనంలోనే నిర్వహించాల్సి వస్తుందని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇంచార్జ నిర్వాహకులు తెలుపుతున్నారు. కార్యాలయ నిర్వహణలో అధిక ఆదాయం వస్తున్న ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోవడంలో అద్దె భవనంలోనే నిర్వహించాల్సి వస్తుందని వారు తెలుపుతున్నారు. ప్రతి రోజూ పది నుంచి 20 లోపు మంది లబ్ధిదారులు వచ్చి ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని పేర్కొంటున్నారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయం కూడా వెటర్నరీ భవనంలో నిర్వహిస్తున్నారు. ఆ భవనం వారిది కావడం వలన అది కూడా ఇరుకు గదుల్లో నిర్వహిస్తూ ఉన్నారు. గతంలో పాత తహశీల్దార్ కార్యాలయం ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయం కు అప్పగించడంతో ఈ పరిస్థితి వచ్చిందని అధికారులు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ కల్లూరు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం తహశీల్దార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేనందున ఇరుగు గదుల్లో నిర్వహించాల్సి వస్తుందని ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆలోచించి ఆలకించి నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పినపాక:** పినపాక మండల పరిధిలో విద్యుత్ షాక్‌కి గురై మరణించిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. మల్లారం గ్రామ పంచాయితీ చిన్నరాజుపేట గ్రామానికి చెందిన పోలెబోయిన పొట్టెయ్య(65)ఇంట్లోని సర్వీస్ వైర్‌ని ఎలుకలు కొట్టిన విషయం గమనించకపోవడంతో ఈ సంఘటన జరిగింది. విద్యుత్ శాఖ ఏఈ జి వేణు గోపాల్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఇంట్లోని సర్వీస్ వైరుని ఎలుకలు కొరకడం వల్ల ఇన్స్టాలేషన్ ఊడిపోయింని, పొట్టెయ్య ఇంట్లో బట్టలారేసుకోవడానికి ఉపయోగించే జీఐ విద్యుత్ వైర్ ఇన్స్టాలేషన్ తొగిపోయిన సర్వీస్ వైర్‌ని తాకిందని, ఇది గమనించని పొట్టయ్య జీఐ వైర్‌ను తాకడంతో మృతి చెందినట్లు తెలిపారు.